నవతెలంగాణ 1
మెదక్
గురువారం | 23 మే 2024 | www.navatelangana.com

కుటుంబ కలహాలతో బాలిక బలస్మరణం



నవతెలంగాణ-వెల్దుర్తి

కుటుంబ కలహాలతో బాలిక బలస్మరణం పొందిన సంఘటన మండల పరిధి చేరిలా గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సేరిల గ్రామానికి చెందిన యాదమ్మ శ్రీనివాస్ దంపతుల మూడవ కూతురు పావని 19 సంవత్సరాలు ఇంట్లో కుటుంబ కలహాలు రోజురోజుకు మితిమీరడంతో పావని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో చూన్నితో ఉరివేసుకొని బరస్మరణం చేసుకున్నట్లు తెలిపారు. తండ్రి శ్రీనివాస్ తల్లి బాలమణి చెల్లె మంజుల కలసి ఇంట్లో కొట్లాటలు పెట్టేవారని వారి బాధలకు తాళలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి శ్రీనివాస్ పోలీస్ స్టేషన్లో తల్లి బాలమణి చెల్లెలు మంజులపై పిటిషన్ ఇచ్చినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ, రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ బుధవారం మెదక్ డిఎం హెచ్ ఓ శ్రీరామ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి డాక్టర్ నవీన్ తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం సంబంధిత డాక్టర్ సౌజన్యను అడిగి వివరాలను తెలుసుకున్నారు. అవుట్ పేషెంట్స్ ఎంతమంది వస్తున్నారు. ఈ నెలలో డెలివరీ ఎంత మంది అయ్యారు. ఏలాంటి వ్యాధులు సంభవిస్తున్నాయి. జాగ్రత్తలు తీసుకుంటున్నారా, హాస్పటల్లో టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుతున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్కి వచ్చే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బంది ఉన్నారు.

ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల సన్మానం

నవతెలంగాణ-కౌడిపల్లి



మెదక్ జిల్లాలోని అత్యధికంగా ఉపాధి హామి కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించిన మండలంగా కౌడిపల్లిని గుర్తించారు. మెదక్ జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇప్పిచ్చిన మండలంగా గుర్తింపు పొందింది. అందుకుగాను మండల అభివృద్ధి అధికారి ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ పుణ్యదాస్ ఆధ్వర్యంలో క్షేత సహాయకులకు పంచాయతీ కార్యదర్శులకు ప్రశంస బహుమతులు ఉత్తమ క్షేత సహాయకులు రాజిపేట్ గంగారాం గౌడ్, బుజరంపేట్ వీరేశం, కుట్లపల్లి శేకలి, కంచన్పల్లి కరుణాకర్, మహమ్మద్ నగర్ సుధాకర్, తిమ్మాపూర్ శంకర్, ఉత్తమ సాంకేతిక నాయకులు ప్రసాద్ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, సాంకేతిక నాయకులు హీరియా, పంచాయతీ కార్యదర్శులు నరహరి, సౌజన్య, సాదియా బేగం, రాజశేఖర్, జనార్ధన్, బిక్షపతి, కుమార్, ముత్యాలు, మంగమ్మ ,నాగరాణి, నరేందర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం



నవతెలంగాణ-పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీ వేంకటేశ్వర హాస్పిటల్ వారు ఉచిత సంతాన సాఫల్య శిబిరం బుధవారం నాడు నిర్వ హించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు నవీన్, వెంకటేష్ గౌడ్, రవి గుప్తా. విఠలేశ్వర్ గుప్తాలు వెల్లడించారు. పాపన్నపేట టేక్మాల్ మండలాల నుంచి సంతాన లేమితో బాధపడు తున్న వారు వెంకటేశ్వర ఆస్పత్రిలో నిర్వహించిన క్యాంపులో 63 మంది పేషెంట్లు డాక్టర్లను సంప్రదించారు. కి,ఐవిఎఫ్ అక్సిస్స్ ఫెర్టిలిటీ కేద్రం హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా డాక్టర్ రామ్ లక్ష్మీ నారాయణ, ఇన్ ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ అముదల్ల శృతి 63 మంది మహిళలను ఉచిత పరీక్షలు నిర్వహించి సమస్యలు ఉన్న మహిళలకు సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు ఉచిత మందులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరం సుదూరంగా వెళ్ళలేని వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు..

ఎస్సి కార్పొరేషన్ నిధులను విడుదల చేయాలి

నవతెలంగాణ-నార్సింగి



రాష్ట్ర ప్రభుత్వం గతం లో ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన లోన్లు మార్చ్లో విడుదల చేసేదని, కానీ సంవత్సరాలు గడుస్తున్నా లోన్ల విషయం పట్టించుకోవడం లేదని మాలల హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల మైసయ్య, చేగుంట మండల అధ్యక్షుడు చింత కింది బాల ఎల్లం, నార్సింగి మండల అధ్యక్షుడు చింతల మల్లేష్లు మండి పడ్డారు. మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడుతూ 2021, 22,23 సంవత్సరాలలో కార్పొరేషన్కు సంబంధించిన కొన్ని బిల్లులు రాలేదని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వడం లేదని, గతంలో ఉన్న ప్రభుత్వం హయాంలో లోన్ల విషయంలో నిర్లక్ష్యం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ సంవత్సరము ఎస్సీ కార్పొరేషన్ లోన్ల కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీలకు సంబంధించిన విద్య, కార్పొరేట్ హాస్పిటల్స్ లో వైద్యం అందించవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఎస్సీలకు అందవలసిన సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు జరిగి ఇంత సమయం గడిచినా కొత్త పింఛన్లు ఇవ్వడం లేదని, వెంటనే పింఛన్లను, ఇండ్లను మంజూరు చేయవలసిందిగా కోరారు.

సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు



నవతెలంగాణ-కౌడిపల్లి

జనగామ జిల్లా పేరును సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా మారుస్తామని సీఎం ప్రకటన చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రం కృష్ణ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం కృష్ణ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం నూతన జిల్లాలను మండలాలను పంచాయతీలను ఏర్పాటు చేసినప్పుడు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని రాష్ట్రంలోని గౌడ సంఘాలు డిమాండ్ చేసినప్పటికీ అప్పటి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని గౌడ కులస్తులు ఉద్యమం చేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా పాలనలో బహుజన రాజ్య స్థాపనలో ఎన్నో పోరాటాలు చేసి పరిపాలన చేపట్టిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ త్యాగాన్ని పోరాటాన్ని గుర్తించి జనగామ జిల్లాకు ఆయన పేరు కేటాయించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా గౌడ కులాస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా పేరు పెట్టాలని గౌడ సంఘాల నాయకులు చేసిన పోరాట ఫలితంగా గత ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పించడంలో ముఖ్య పాత్ర పోషించిన రాష్ట్ర రవాణా శాఖ బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చంద్రం దుర్గ గౌడ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పటేల్ వెంకటేష్ గౌడ్, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేల భౌతిక స్థితి మెరుగుపడుతుంది

నవతెలంగాణ-నిజాంపేట



రైతులు పచ్చిరొట్ట ఎరువులు సాగు చేసుకుంటే నేల భౌతిక స్థితి మెరుగుపడి గుల్లగా మారుతుందని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ రోజు మండలంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నందు పచ్చి రొట్ట ఎరువుల పంపిణిని ప్రారంబించారు. రైతులకు పచ్చి రొట్ట ఎరువులు 60% సబ్సిడీపై నిజాంపేట్ మండలంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం , డిసిఎంఎస్లో అందుబాటులో ఉన్నాయని రైతులు పచ్చిరొట్ట వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చి రొట్ట ఏరువు లబిస్తుంది .60 కిలోల నత్రజని , 15 కేజీల భాస్వరం , 50 కేజీల పొటాష్ భూమిలో కలుస్తుందన్నారు. పచ్చి రొట్ట ఎరువులు వేసుకోవడం వల్ల నేల బౌతిక స్థితి మెరుగుపడి, భూమి గుల్లగా మారి నేలలోకి నీరు ఇంకే గుణం పెరుగుతుందని ,నెలలో సేంద్రీయ పదార్థం పెరగడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది, జీవ రసాయనిక చర్యల వల్ల నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకొని ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచుకుంటుందని చెప్పారు . భూమిలో రసాయన ఎరువులు వేసినపుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగ పడతాయన్నారు. కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చని, చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడుతుందన్నారు. ఎకరానికి 12 నుంచి 15 కిలోల విత్తనం అవసరం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, కావేరి , చింతల స్వామి, సంతు రైతులు పాల్గొన్నారు .

సమస్యలపై.. కదిలిన కలెక్టర్లు







- ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన
- ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బంది నిర్లక్షంపై మండిపాటు
- బడుల్లో చేపట్టాల్సిన పనులపై దృష్టి
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు
- ధరణీ పెండింగ్ దరఖాస్తులు, రేషన్కార్డుల జారీపై సమీక్షలు
- క్షేత్ర పర్యటనలో సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట కలెక్టర్లు
- మరో పక్క జూన్ 4న జరిగే కౌంటింగ్కు ఏర్పాట్లు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల బిజీలో ఉన్న కలెక్టర్లు పోలింగ్ ముగియగానే ప్రజా సమస్యలపై కదిలారు. రాష్ట్ర మంత్రివర్గం చేసిన నిర్ణయాల మేరకు రబీ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయడం, రైతులకు భరోసా కల్పించడం, ఖరీఫ్ సీజన్ సాగు ప్రణాళికలు తయారు చేయడం, విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి విషయాలపై కేంద్రీకరించారు. పాఠశాలల పునఃప్రారంభం వరకు ఆదర్శ అమ్మ పాఠశాల కమిటీల పర్యవేక్షణలో మౌళిక సదుపాయాలకు సంబంధించిన పనుల్ని పూర్తి చేసేందుకు పూనుకున్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తులు, రేషన్కార్డుల జారీపై సమీక్షలు చేసి అధికార యంత్రాంగాన్ని పురమాయిస్తున్నారు. వరుసగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సందర్శించి రైతులతో మాట్లాడుతున్నారు. సమస్యల్ని పరిష్కరించేందుకు ఆదేశాలు జారీ చేస్తూనే ఐకేపీ, పీఏసీఎస్ సిబ్బంది నిర్లక్ష్యాన్ని గుర్తించి హెచ్చరిస్తున్నారు. పాఠశాలల్లో జరగాల్సిన పనుల పట్ల నిర్లక్షంగా ఉన్న హెచ్ఎంలకు సోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంగారెడ్డి, మెదక్, సిద్ధిపేట మూడు జిల్లాల కలెక్టర్లు సైతం ఫీల్డ్ పర్యటనలకు ప్రాధాన్యత నిస్తునే సాయంత్రం పూట అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. మరో పక్క జూన్ 4న జరగాల్సిన కౌంటింగ్ ఏర్పాట్లను చేస్తున్నారు.

ధాన్యం కొనుగోళ్లపై దృష్టి..

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. అకాల వర్షాలు కురుస్తున్నందున కళ్లాల్లో ధాన్యం తడిస్తుంది. లారీల సమస్య వల్ల కాంట వేసిన ధాన్యం మార్కెట్లోనే మూలుగుతున్న పరిస్థితులున్నాయి. దీంతో జిల్లా కలెక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని పరిశీలిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కందిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వాహకుల్ని ఆదేశించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నియెజకవర్గ కేంద్రమైన జోగిపేటలో కలెక్టర్ పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఐకేపీ కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లల్లో తలెత్తుతున్న సమస్యలు, ఇబ్బందుల్ని అడిగి తెల్సుకున్నారు. ధాన్యం కొనుగోళ్లు, బస్తాల్ని మిల్లు పాయింట్లకు తరలించే విషయంలో కొనసాగుతున్న సిబ్బంది నిర్లక్ష్యాన్ని గమనించి వార్నింగ్ ఇచ్చారు. రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోళ్లను సవ్యంగా చేయాలని ఆదేశించారు. జహీరాబాద్ ట్రైడెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలపైన కూడా సమీక్షించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సైతం ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని సందర్శించారు. సిద్ధిపేట కలెక్టర్ మను చౌదరి సిద్దిపేట అర్బన్ మండలంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ముగ్గురు కలెక్టర్లు కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని పరిశీలించడమే కాకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ల పర్యటన తర్వాత ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెరిగింది. కాంటా వేసిన ధాన్యం సైతం వెంట వెంటనే మిల్లులకు రవాణా జరుగుతోంది. కలెక్టర్లు రంగంలోకి దిగే సరికి ఐకేపీ, పీఏసీఎస్, సివిల్సప్లయి, మిల్లర్లు సైతం కదిలి పనిచేస్తున్న పరిస్థితి ఏర్పడింది.

పాఠశాలల పనులపై కేంద్రీకరణ

జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. దీంతో అప్పటిలోగా ఆయా పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చేపట్టిన పనుల్ని పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రూ.600 కోట్ల నిధుల్ని సైతం విడుదల చేసింది. గత ప్ర భుత్వం మన ఊరు-మన బడి కింద చేప ట్టిన పనులతో పాటు కొత్తగా చేయాల్సిన పనుల్ని సైతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కవి ఎటీ తీర్మానం మేరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేశారు. మ రో 20 రోజులు సమయమే ఉన్నందున పాఠశాలల్లో చేప ట్టిన పనుల్లోనూ వేగం పెంచేందుకు కలెక్టర్లు కేంద్రీకరిం చారు. సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆందోల్లోని ప్రభుత్వ పా ఠశాలల్ని స్వీయంగా పరిశీలించారు. మరుగుదొడ్లు, నీటి వసతి, ఇతర సమస్యల్ని పరిశీలించారు. పాఠశాల్లో చేప ట్టాల్సిన పనుల విషయంలో నిర్లక్షంగా ఉన్న హెచ్ఎంలకు కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. దీంతో జిల్లా లోని ఇత ర హెచ్ఎంలు సైతం అప్రమత్తమయ్యారు. సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోనూ ప్రభుత్వ పాఠశాలల్లో జరుగు తున్న పనుల్ని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

ధరణీ, రేషన్కార్డుల దరఖాస్తులపై

ప్రజా పాలనలో స్వీకరించిన ధరణీ, రేషన్కార్డులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులపై కూడా కలెక్టర్లు దృష్టి సారించారు. రెవెన్యూ, సివిల్సప్లయి ఇతర శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ధరణీకి సంబం ధించిన సమస్యల్ని పరిష్కరించాలని తహశీల్దార్లు, ఆర్డీఓలకు సూచించారు. ప్రజా పాలనలో ధరణీ భూ సమస్యలపై వేలాది దరఖాస్తులు వచ్చాయి. వాటిని మార్గదర్శకాల మేరకు పరిష్కరించేందుకు పూనుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు సిద్ధమవుతుంది. కోడ్ పూర్తవగానే రేషన్కార్డులు మంజూరు చేస్తారంటున్నారు. అందు కోసమే మూడు జిల్లాల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హుల్ని గుర్తించాల్సి ఉంది. పాత రేషన్కార్డుల్ని కూడా మార్పు చేయనున్నందున వాటికి సంబంధించిన ఏర్పాట్లను కూడా చేస్తున్నారు.

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం..

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం చేస్తున్నారు. ఇప్పటికే సాగు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆయా పంటల సాగు విస్తీర్ణాన్ని బట్టి అవసరమైన విత్తనాలు, ఎరువుల్ని సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు చేసింది. సీజన్ ప్రారంభంలోనే సంగారెడ్డి జిల్లా జోగిపేటలో జీలుగ, జనుము విత్తనాల కోసం రైతులు క్యూలైన్లో పట్టాదారు పాసుపుస్తకాలు పెట్టడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాకలో రైతులు విత్తనాల కోసం తిప్పలు పడడంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించారు. వ్యవసాయ శాఖను అప్రమత్తం చేశారు. మెదక్ జిల్లా చిలిపిచెడ్లోనూ జీలుగ, జనుము విత్తనాల కోసం రైతులు ఎగబడ్డారు. సరిపడ లేకపోవడంతో వ్యవసాయ అధికారులు పోలీస్ పహరాలో పంపిణీ చేయాల్సి వచ్చింది. అదే విధంగా ఖరీఫ్ రుణ ప్రణాళికల్ని సిద్ధం చేసిన కలెక్టర్లు ఆయా బ్యాంకర్లు రైతులకు రుణాలిచ్చే విషయంతో పాటు రుణమాఫీ కోసం కూడా వివరాల్ని సిద్ధం చేస్తున్నారు.

ధాన్యం నిల్వలు ఎగుమతి జరిగేలా చూడాలి

నవతెలంగాణ-మెదక్



ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిలువలను ప్రాధాన్యత క్రమంలో ఎగుమతి జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ధాన్యం కొనుగోలు ఎగుమతి దిగుమతుల లోటుపాట్లపై డిపిఎం, ఏపీఎంలు సీసీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 108 ఐకెపి కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో 25 కేంద్రాలు కొనుగోళ్లు పూర్తిచేసుకుని మూసివేయబడినట్లు తెలిపారు. రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, లారీలు కొరత ఉన్నప్పటికీ లోకల్ సోర్స్ను ఉపయోగించి రవాణా చేయించాలన్నారు. నాణ్యత గల ధాన్యాన్ని రైతుల దగ్గర నుండి తీసుకుని అంతే నాణ్యత గల ధాన్యాన్ని మిల్లులకు పంపినట్లయితే సరసమైన ధర లభ్యమై రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ తన దృష్టికి తేవాలని వివరించారు. కొనుగోలు కేంద్రాల వారిగా నిర్వాహకుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, డిసిఎస్ఓ బ్రహ్మ రావు, డిఎం సివిల్ సప్లై హరికృష్ణ, డిసిఓ కరుణ, సంబంధిత ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ఏటీఎంలు సీసీలు పాల్గొన్నారు

ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



నవతెలంగాణ-మెదక్

ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలుర)లో చీఫ్ సూపెరింటెండెంట్స్, డిపార్ట్మెంట్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్మెంటల్ అధికారులు, విద్యార్థులకు మొబైల్ ఫోన్స్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్కు అనుమతి లేదని తెలిపారు. వేసవి కాలం కావున విద్యార్థులకు త్రాగు నీరు, ఫస్ట్ ఎయిడ్ మెడిసిన్ అందు బాటులో ఉంచాలన్నారు. నిమిషం నిబంధన ఈసారి అమ లులో ఉందని, విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రా నికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరీ క్షల కమిటీ సభ్యులు శశిధర్, అశోక్, ఫ్లయింగ్ స్క్వాడ్ నరేందర్,సీనియర్ ప్రిన్సిపల్ రవీందర్, శ్రీనివాస్గౌడ్ పాల్గొన్నారు.

జీవ వైవిధ్యం గూర్చి అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-మెదక్



జీవ వైవిధ్యం అనేది భవిష్యత్ తరాలకు విపరీతమైన విలువైన ప్రపంచ ఆస్తి అని విద్యార్థి దశ నుండే సమాజానికి అవగాహన చేయాలని అదనపు కలెక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్లో ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవాన్ని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ కోఆర్డినేటర్స్ సుదర్శన్ మూర్తి సంబంధిత విద్యార్థినులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవాన్ని ఏటా జరుపుకోవాలని యుఎన్ నిర్ణయించిందని చెప్పారు. మానవ మనుగడ జీవవైవిధ్యం మీద ఆధారపడి ఉంటుందని ప్రకృతిని కాపాడుకోవడం కోసం మనమంతా నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉంటుందని, వాతావరణ నీటి శబ్ద కాలుష్యాలతో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడి అకాల వర్షాలు, బ్యాక్టీరియా వైరస్ వ్యాప్తి చెందుతున్నాయని, అడవులు నరికివేత వలన సకాలంలో వర్షాలు పడక పంటలు పండటం లేదని చెట్లు నాటి భూతాపాన్ని తగ్గించి జీవవైవిధ్యాన్ని పరిరక్షించాలని, ఇలాంటి అంశాలను భావిభారత పౌరులుగా విద్యార్థి విద్యార్థులు సమాజంలోకి తీసుకుని అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 80 శాతం మంది ప్రజలు ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం సాంప్రదాయ మొక్కల ఆధారిత మందుల పై ఆధారపడుతున్నారని తెలిపారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందన్నారు.

సబ్సిడీ ధరలకే విత్తనాలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని గ్రామాల రైతులకు వానకాలం సీజన్కి సంబంధించి పచ్చిరొట్ట ఎరువులు జనుము (200 క్వింటాలు), జీలుగ (200 క్వింటాలు), విత్తనాలు 60% సబ్సిడీలో ఆగ్రోస్ , డిసిఎంఎస్ మండల కేంద్రంలో నందు అందుబాటులో కలవు. జనుము 40 కిలోలు రూ.1448 జీలుగ 30కిలోలు రూ.1116. కావల్సిన రైతులు తమ పట్టా పాస్బుక్ జిరాక్స్ తీసుకుని వచ్చి సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతు న్నామని వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, కావేరీలు తెలిపారు

దళిత వైతాళికుడు భాగ్యరెడ్డివర్మ



నవతెలంగాణ-మెదక్

దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన వ్యక్తి భాగ్యరెడ్డి వర్మ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. బుధవారం కలెక్టరేట్లో భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి ఉత్సవాలను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు రమేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలవ రాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాలబాలికలకు విద్యను నేర్పడం కోసం హైదరాబాదులోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించడం హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910వ సంవత్సరంలో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారన్నారు. భాగ్య రెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్యసంఘాన్ని ఏర్పాటు చేశాడని, అప్పటి నుండి జగన్మిత్ర మండలి యొక్క కార్యకలాపాలు మన్యసంఘం ద్వారా కొనసాగించడం జరుగుతుందన్నారు. మన్యసంఘం అంటరాని కులాల ప్రజల్లో సాహిత్యం, హరికథలు, ఉపన్యాసాల ద్వారా చైతన్యం తీసుకురావటానికి ప్రయత్నించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలు సందర్శన

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల పరిధి శెట్టిపల్లి కలాం లింగాపూర్ వెల్దుర్తి గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు రైతులు దళారులను నమ్మొద్దని సరైన ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. దాన్యం సరైన తేమ శాతం కలిగి ఉండాలన్నారు. పలు రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తూకం వేసిన ధాన్యాన్ని మండల కేంద్రంలో ఉన్న రైస్ మిల్లుల్లో నిల్వ ఉంచుకోవాలని రైస్మిల్ యజమానులతో మాట్లాడారు. ఉప్పులింగాపూర్ రాజరాజేశ్వరి రైస్మిల్ యజమానితో మాట్లాడి పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవాలని సూచించారు. శెట్టిపల్లి కలాం పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన గోదాంలో ధాన్యాన్ని విలువ చేసుకోవడానికి అనువుగా ఉందని దాంట్లో నిలువ చేయాలని సూచించారు. తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి మండల కేంద్రంలో ఉన్న నూతనంగా ఏర్పాటుచేసిన గణేష్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు 20000 మెట్రిక్ టన్నుల దాన్య నిల్వ చేసుకోవాలని యజమానితో మాట్లాడారు. నెల్లూరు గ్రామ శివారులో ఉన్న బాలాజీ ఇండస్ట్రీస్ రైస్ మిల్లు 1600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిల్వ చేసుకోవాలని రైస్ మిల్ యజమానులతో మాట్లాడారు. మీ మండలంలో పండించిన ధాన్యాన్ని మీ మండలంలో ఉన్న రైస్ మిల్ గోదాముల్లో భద్రపరిచి సమయాన్ని కూలంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వీరి వెంట వెల్దుర్తి తహసిల్దార్ తులసి రామ్ ఆర్ఐ జయభారత్ రెడ్డి వ్యవసాయ అధికారులు రైతులు ఉన్నారు.

గుర్తు తెలియని రెండు మృత దేహాలు లభ్యం

- హత్య చేసి అతికిరాతకంగా తగలబెట్టి పార వేసి వెళ్లినట్లు పోలీసుల అనుమానం
- సంఘటన స్థలాన్ని సందర్శించిన డీఎస్పీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్



గుర్తు తెలియని రెండు మృతదేహాలు నర్సాపూర్ రాయరావు చెరువు కట్ట కింద అలుగు ప్రాంతంలోని చెట్ల పొదల్లో లభ్యమైన సంఘటన బుధవారం నర్సాపూర్ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్సాపూర్ రాయరావు చెరువు ప్రాంతంలో చెట్ల పొదల్లో గుర్తు తెలియని ఒక మహిళ, ఒక పురుషుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి మృతదేహాలను పెట్రోల్ పోసి తగలబెట్టి ఈ ప్రాంతానికి తీసుకువచ్చి పార వేసి వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు. వీరి వయసు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృత దేహాలను చూస్తే కుళ్లిపోయి గుర్తుపట్టలేనంతగా ఉన్నాయి. వీరిద్దరిని ఎక్కడో చంపివేసి, మృత దేహాలను సుమారు ఐదు రోజుల క్రితం పారవేసి వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ జంట హత్యల వెనుక వివాహేతర సంబంధం, భూమి తగాదాల వంటి మరేదైనా ఉందా అన్న కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు . ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఎస్ఐ పుష్ప రాజ్, సిఐ జాన్ రెడ్డిలు తెలిపారు.

ఐటీఐ అడ్మిషన్లు ప్రారంభం



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్‌లోని శ్రీ వెంకటేశ్వర ఐటీఐలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ బ్రహ్మం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఐటీఐ ట్రేడ్‌లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వారికి అన్ని రకాల పరిశ్రమలలో ఉద్యోగాలు విరివిగా వచ్చే అవకాశం ఉంటుందన్నారు. జూనియర్ లైన్మెన్ ఉద్యోగాలు, సబ్ స్టేషన్ ఆపరేటర్ ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఇలాంటి వృత్తి విద్య కోర్సుల్లో అడ్మిషన్ కావడానికి ఎలక్ట్రీషన్, పిట్టర్, డీజిల్ మెకానిక్ కోర్సులో చేరవచ్చు అన్నారు. ఆసక్తి గల వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని.. మిగతా వివరాలు కోసం ఫోన్ నెంబర్ 9398238423ను సంప్రదించాలన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రంలో నాబార్డ్ డీడీఎం తనిఖీలు



నవతెలంగాణ-మనూర్

నాగల్గిద్ద మండలంలోని మావినెల్లి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని నాబార్డ్ డీడీఎం విశ్వతేజ్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం నిర్వాహణ బాగుందని మెచ్చుకున్నారు. ఇప్పటి వరకు 6 మెట్రిక్ టన్నుల జొన్నలను రైతుల నుండి కొనుగోలు చేశామన్నారు. రైతులకు ఇబ్బంది కలుగకుండా రోజు వారీగా టోకెన్స్ ఇవ్వడం మంచిదే అన్నారు. నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయని.. ఎలాంటి అనుమానం లేదని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగల్గిద్ద రైతు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రాజు, రైతులు పాల్గొన్నారు.

గెస్ట్ టీచర్ల దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ హెూతి(కే) గ్రామంలోని గురుకుల పాఠశాల, కళాశాల (బాలికల)లో, మునిపల్లి మండలంలోని లింగంపల్లి గ్రామంలోని గురుకుల పాఠశాల, కళాశాల (బాలుర)లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ విజయ, సురభి చైతన్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాశాల స్థాయిలో గణితం, భౌతిక, రసాయన, జంతు, వృక్ష శాస్త్రలు, మరియు పాఠశాల స్థాయిలో తెలుగు, సంస్కృతం, హిందీ, ఆంగ్లం, గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం పోస్టులకు ఆసక్తి గల వారు జూన్ 2వ తేదీన హెూతి కే పాఠశాలకు ఉదయం 10 గంటల వరకు రావాలన్నారు. ఆరోజే అక్కడికి వచ్చిన వాళ్లకు డెమోలు తీసుకుంటారన్నారు. అభ్యర్థులు వచ్చేటప్పుడు సంబంధిత పత్రాలను వెంట తీసుకురావాలన్నారు. సెలెక్ట్ అయిన వాళ్ళు తప్పని సరిగా అకాడమిక్ ఇయర్ మొత్తం 'తప్పని సరిగా ఉంటాం' అని రాసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు.



కేతకీ హుండీ ఆదాయం 26.53 లక్షలు

నవతెలంగాణ-ఝరాసంగం

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రల నుండి వచ్చే భక్తులు స్వామివారికి 67 రోజులుగా కానుకల రూపంలో వేసిన హుండీ ఆదాయం లెక్కించగా రూ.26,53,240 వచ్చినట్లు ఆలయ ఇన్చార్జి కార్యీర్వహణాధికారి శశిధర్ వెల్లడించారు. లెక్కించగ వచ్చిన ఆదాయన్ని బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ అధికారులు శివకుమార్, రమేష్, కామారెడ్డి జిల్లా రాజ రాజేశ్వర సేవా సమితి సభ్యులు, అర్చకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో స్నానానికి వెళ్లి యువకుడి మృతి



నవతెలంగాణ-జిన్నారం

చెరువులో స్నానం చేయడానికి వెళ్లిన ఓ యువకుడు జేసీబీ గుంతలో మునిగి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని వావిలాల చెరువు వద్ద జరిగింది. జిన్నారం ఎస్ఐ విజయరావు, మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మన్ననూరు మండలం పులకుర్తి గ్రామానికి చెందిన ఔసుల గణపతి ప్రస్తుతం ఏడీపీఎల్ గిరి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతని కుమారుడు శివకుమార్(20) స్నేహితుడి సోదరుడు వివాహం కోసం స్నేహితులు అక్షయ్, కార్తీక్, గౌతమ్, కరణ్‌సింగ్, యశ్వంత్‌లతో కలిసి ఈనెల 20న మెదక్‌కు వెళ్లాడు. పెండ్లి నుంచి తిరిగి ఇంటికి వస్తుండగా అతడి స్నేహితుడి అమ్మమ్మ గారి ఊరైన జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం గ్రామంలో రాత్రికి బస చేశారు. ఈనెల 21న మధ్యాహ్నం సమయంలో వావిలాల పీర్ల చెరువులో స్నానం కోసం స్నేహితులతో కలిసి వెళ్లాడు. ఈ నేపథ్యంలో చెరువులోని జేసీబీ గుంతలో శివకుమార్ పడిపోయాడు. ఈత రాకపోవడంతో పైకి రాలేక మృతి చెందాడు. అదేరోజు మృతదేహం కోసం ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదని.. మరుసటి రోజు(ఈనెల 22న) శివకుమార్ మృతదేహం నీటిపై తేలిందని మృతుని తండ్రి వాపోయాడు. ఈత రాకపోవడంతోనే శివకుమార్ మృతి చెందాడని.. ఎవరిపై అనుమానం లేదని మృతుని తండ్రి ఫిర్యాదు చేశాడని ఎస్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

నేడు సబ్సిడీ జనుము విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలో నేడు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ద్వారా సబ్సిడీ జనుము విత్తనాల పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ తెలిపారు. మండలంలో 100 క్వింటాలు (250 బస్తాలు) అందుబాటులో ఉన్నాయన్నారు. వీటి మార్కెట్ ధర రూ.9050 ఉండగా, 60 శాతం సబ్సిడీ ద్వారా రూ.3620 లకే రైతులకు అందిస్తున్నామన్నారు. 40 కిలోల బస్తకు రూ.1448 రైతులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. విత్తనాలు అవసరం ఉన్న రైతులు ఉదయం 10 గంటలకు పట్టదార్ పాసు పుస్తకం,ఆధార్ కార్డు జీరాక్స్ పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.

అమీన్‌పూర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్టు అమీన్‌పూర్ సెక్షన్ ఏఏఈ ఆర్.వెంకటరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మియాపూర్ జేటీపీఎల్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి పీఎస్ఆర్ హిల్స్ 11 కేవీ ఫీడరు మీద ఉన్న చెట్ల కొమ్మలను కత్తిరించేందుకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు వెదిరి టౌన్‌షిప్, అర్బన్ రైస్, విజేత గోదాము బ్యాక్ సైడ్, మధ్యాహ్నం 1.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఓడీఎఫ్ కాలనీ, లక్ష్మీ హెూమ్స్ ఏరియా, హెచ్‌పీ పెట్రోల్ పంప్ బ్యాక్ సైడ్, ఆర్ఆర్ హెూమ్స్, సాయి విల్లా, హ్యాపీ హెూమ్స్, ఎస్ఎస్ హెూమ్స్, గ్రీన్ విల్లాస్, భరత్ నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, కాలనీవాసులు, ప్రజలు సహకరించాలని కోరారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జహీరాబాద్

రోడ్డు దాటుతున్న బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన మొగుడంపల్లి మండలంలోని మాడికి గ్రామ పరిధిలో గల జాతీయ రహదారి 65 పై జరిగింది. చిరాకుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగేష్(33), అనిత దంపతులు రోజుమాదిరిగా కర్ణాటకలోని మన్నాఎక్కిలిలో బుధవారం కూలి పని ముగించుకుని బైక్‌పై తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో జాతీయ రహదారి 65పై రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపు నుంచి ముంబై వైపు వెళ్తున్న ఓ గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొట్టింది. దాంతో నాగేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు



- పేరుకు మాత్రమే బోర్డులు
- మైదానంలో మౌలిక వసతులు లోటు

నవతెలంగాణ-మునిపల్లి

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను.. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందింపజేసి గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన క్రీడాకారులను తయారు చేయడం కోసం గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పల్లెల్లో క్రీడా ప్రాంగణలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామంలో అనుకూలమైన స్థలాలను ఎంపిక చేసి క్రీడా బోర్డులను ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. కానీ కొన్ని గ్రామాల్లో స్థలం లేకపోవడంతో పాఠశాలల ఆవరణలోనే క్రీడా బోర్డు పెట్టారు. మరికొన్నిచోట్ల అప్పటికప్పుడు ముళ్ల పొదలను, రైతులు పశు వ్యర్థాలను వేసే స్థలాన్ని తొలగించి మైదానాలను ఏర్పాటు చేశారు. ఎంతో ఆర్భాటంగా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అయితే అధికారుల నిర్వహణ లోపం కారణంగా మైదానాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయి. పేరుకు మాత్రం బోర్డులను ఏర్పాటు చేసి పట్టించుకోవడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగా మైదానంలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని గ్రామీణ ప్రజలు విమర్శిస్తున్నారు. క్రీడా మైదానాలు గ్రామాల్లో బోర్డుకే పరిమితం తప్పా.. వాటితో ఎటువంటి ఉపయోగం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో మైదానం ఏర్పాటుకు ఉపాధి హామీ కింద లక్షలు ఖర్చు చేశారు. గ్రామ పంచాయతీలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. కానీ మైదానాలు అనుకూలంగా లేకపోవడంతో ఆటగాళ్లు ఎవరూ మైదానం వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన మైదానాల్లో సదుపాయాలు కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని క్రీడాకారులు విమర్శిస్తున్నారు. క్రీడా మైదానాలకు వెళ్లి చూస్తే గడ్డి, గుంతలు పిచ్చిమొక్కలతో క్రీడమైదానాలు దర్శనమిస్తున్నాయి. ఈ విషయమై అధికారులను వివరణ కోరగా త్వరలోనే పరిష్కరిస్తామని చెప్తున్నారే తప్పా.. ఆ దిశగా చర్యలు తీసుకోవట్లేదని గ్రామీణ ప్రాంత యువకులు మండిపడుతున్నారు.

సరైన స్థలాల్లేక ఆడుకోలేకపోతున్నాం



నాకు ఖోఖో అంటే అమితమైన ఇష్టం. ఖోఖో గ్రౌండ్ సరిగ్గా లేకపోవడంతో ఎక్కడా ఆడుకోలేకపోతున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆట స్థలాలను అనుకూలంగా మార్చాలి.

– మ్యాతరి ప్రశాంత్

ఆటలకు సరైన స్థలాల్లేవు..



నాకు వాలిబాల్ ఆట అంటే ఇష్టం. కానీ ఆడుకునేందుకు క్రీడాప్రాంగణాలు సరిగా లేనందున ఆడలేకపోతున్నాం. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆట స్థలాలనుఅందుబాటులోకి తీసుకురావాలి.

– తలారి ఉదయ్‌కుమార్

క్రీడా స్థలాలను ఉపయోగంలోకి తేవాలి



నాకు క్రికెట్ ఆట అంటే ఎంతో ఇష్టం. కానీ ఆట స్థలాలు అనుకూలంగా లేక ఆడ లేకపోతున్నాం. అధికారులు స్పందించి గ్రామీణ క్రీడాకారులకు అనుకూలంగా క్రీడా స్థలాలను ఉపయోగం లోకి తేవాల్సిన అవసరం ఉంది.

– బండారి విజయ్

ఓట్ల లెక్కింపును పగడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో కౌంటింగ్ సూపర్‌వైజర్లకు, సహాయకులకు ఈవీఎంలలో నిక్షిప్తమై వున్నా ఓట్ల లెక్కింపు ఎలాచేయాలనే అంశంపై మాస్టర్ ట్రైనర్ ద్వారా బుధవారం శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో పాటు స్థానిక అదనపు కలెక్టర్ చంద్రశేఖర్,కామారెడ్డి అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా జూన్ 4న జరుగు ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి ఏర్పాట్లు సిద్ధమయ్యా యన్నారు. కౌంటింగ్ సూపర్‌వైజర్లు 153, సహాయకులు 173 మంది సిబ్బంది, మొత్తంగా 326 మందికి బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. మొత్తం 14 టేబుల్స్ వుంటాయని అందుకనుగుణంగా, రెండో శిక్షణా కార్యక్రమంలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సిబ్బందిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు, రాజు, పాండు అశోక చక్రవర్తి, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్గ్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల నుంచి వచ్చిన కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు,సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు



నవతెలంగాణ-జహీరాబాద్

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం 05:00 నుంచి 07:00 సమయంలో జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ కామన్ వద్దపీస్ జహీరాబాద్ టౌన్ మెగా వెహికల్ చెకింగ్ చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని 28 విహనాలను సీజ్ చేసి, 130 వాహనాలపై రూ.39,105 ఫైన్ వేసినట్టు తెలిపారు. చాలా వాహనాలపై వున్న పెండింగ్ చలాన్‌లను కట్టించినట్లు చెప్పారు. వాహనదారులకు పదే పదే హెచ్చరిస్తున్నా నెంబర్ ప్లేట్లు లేకుండానే నడుపుతున్నారని.. వెహికిల్‌కు సంబంధించిన డాకుమెంట్స్ కూడా తమ వెంట తీసుకు రావట్లేదన్నారు. ఇక నుంచి నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే ఆ వాహనాలను సిజ్ చేసి కోర్ట్‌లో డిపాజిట్ చేస్తామని.. చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు చేస్తామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజబోయిన రవి, జహీరాబాద్ టౌన్, లక్ష్మరెడ్డి ఎస్ఐ జహీరాబాద్ టౌన్, ప్రసాద్‌రావు ఎస్ఐ జహీరాబాద్ రూరల్, నరేష్ ఎస్ఐ చిరాగ్ పల్లీలు పాల్గొన్నారు.

కండ్లల్లో కన్నీళ్లు.. కష్టాల్లో అన్నదాతలు

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

నేడు రాష్ట్రంలో 'కండ్లల్లో కన్నీళ్లు, కష్టాల్లో అన్నదాతలు' అనే దయనీయ పరిస్థితి ఉన్నదని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. వడ్ల కొనుగులులో, రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వడం లేదని.. రైతుల కన్నీళ్లు తుడవట్లేదని మండిపడ్డారు. అన్నదాత ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునేందుకు తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కో క్వింటాలు ధాన్యానికి మూడు నుంచి ఆరు కిలోల వరకు తరుగు పేరిట కోతలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా లారీల కొరతను నివారించి వరి ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయాలని, ధాన్యాన్ని మిల్లులకు తొందరగా పంపించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు.

గీతమ్‌లో పరిశోధనా వ్యాసాలపై వర్క్‌షాప్



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతమలోని పరిశోధకులు విరివిరిగా పరిశోధనా వ్యాసాలు రాసి, వాటిని ప్రచురించేలా ప్రోత్సహించేందుకుగాను ఈనెల 27న ఒకరోజు ఆన్‌లైన్ వర్క్‌షాప్‌ను గీతం నాలెడ్జ్ రిసోర్స్ సెంటర్ (కేంద్ర గ్రంథాలయం) నిర్వహించనుంది. విద్యాసంబంధ ప్రచురణలు, పరిశోధనలలో విశ్వవ్యాప్తంగా పేరొందిన విలే దీనిని నిర్వహిస్తుందని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో గీతం కేంద్ర గ్రంథాలయ అధికారులు పేర్కొన్నారు. విలే వినియోగదారుల శిక్షణ మేనేజర్ కిమ్ సా ప్రధాన వక్తగా వ్యవహరిస్తారని తెలియజేశారు. గీతమతో అనుబంధంగా ఉన్న పరిశోధకులంతా ఈ ఒకరోజు కార్యశాలలో పాల్గొనవచ్చున్నారు. విలేతో గీతం చేసుకున్న అవగాహన మేరకు, సరిశోధకులు ఎటువంటి ఖర్చు లేకుండా విలే హైబ్రిడ్ జర్నళ్లలో తను పరిశోధనా వ్యాసాలను ప్రచురించవచ్చని తెలిపారు. ఈ కార్యశాలలో పాల్గొనేవారికి తమ వ్యాసాలు ప్రచురించే పద్ధతి, వాటిపై సమీక్ష నాటి ఆమోదం కోసం సమర్పించాల్సిన పత్రాలు వంటి వాటి గురించి మార్గనిర్దేశనం చేస్తారని వివరించారు. ఓపెన్ యాక్సెస్లో (బహిరంగంగా అందుబాటులో ఉండేలా) ప్రచురించడం వల్ల ఒనగూరే ప్రయోజనాలను, ఇతర అంశాలను కూడా అందులో పాల్గొనే పరిశో ధకులకు వివరిస్తారని తెలిపారు. ఈ వర్క్‌షాప్ ముగింపులో సందేహాల నివృత్తి కోసం చివర్లో తగిన సమయం కేటాయిస్తానున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ పేర్ల నమోదు, ఇతరత్రా వివరాల కోసం గీతం నాలెడ్జ్ సెంటర్ అధికారులను సంప్రదించాలని సూచించారు.

ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

రైతులు ఖరీఫ్ సీజన్‌లో పంట పొలాల్లో చేపట్టాల్సిన పనులు, మట్టి పరీక్ష, సేంద్రియ ఎరువులు, కషాయాల తయారీ గురించి డీడీఎస్ మరియు కేవీకే ఆధ్వర్యంలో మొగుడంపల్లి మండలంలోని జామగారిబౌలితండాలో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేవీకే శాస్త్రవేత ఈస్వామి మాట్లాడుతూ.. ప్రస్తుతం పొలాల్లో పంటలు ఉండవు గనుక మట్టి తీసి.. భూసార పరీక్ష చేయడానికి అనుగుణంగా ఉంటుందన్నారు. పొలంలో మట్టిని సేకరించే విధానం, మట్టి పరీక్ష ప్రాముఖ్యత , భూసారా పరీక్ష కార్డుల అనుసరించి ఎరువులు వేయడం వలన కలిగే లాభాల గురించి క్లుప్తంగా వివరించారు. పంటల సేద్య శాస్త్రవేత్త వి. రమేష్ సేంద్రియ ఎరువులైన పంచగవ్య, ఘన జీవామృతం మరియు ద్రవ జీవామృతం రైతులకు ఎలా చేసుకోవాలని ప్రదర్శించి వాటి ఉపయోగాలను వాడే విధానం గురించి క్లుప్తంగా తెలిపారు. పంటలపై వచ్చే చీడ పీడల గురించి వివరించి, పర్యావరణంలో దొరికే ఆకులతో దశపర్ని కషాయం, బ్రహ్మాస్త్రం, పుల్లటి మజ్జిగ తయారీలపై ప్రదర్శించి వాటి ఉపయోగాలను వాడే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిడిఎస్ సూపర్వైజర్లు కేశమ్మా, జీడిగడ్డతండా, జామగారిబౌలితండా తండా, ఉప్పర్పల్లితండా,మన్నపూర్ గ్రామాల మహిళా రైతులు పాల్గొన్నారు.

ఘనంగా కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వార్షికోత్సవం



నవతెలంగాణ-సంగారెడ్డి

కాకతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సంగారెడ్డి బ్రాంచ్ ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ చైర్మెన్ నరసింహారెడ్డి, సీఈవో సంజీవరెడ్డి, ఏజీఎం రాజగోపాల్‌రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం చైర్మెన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఆర్బిఐ అనుమతులతో డీఐసీ జీసీ సౌకర్యం గల అత్యధిక వడ్డీ ఇచ్చే ఏకైక బ్యాంకు ఇది మాత్రమే అన్నారు. ఈ బ్యాంకు స్థాపించి 25ఏండ్లు గడిచినందుకు సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా 37 నెలలకు గాను 10 లక్షలకు 10శాతం వడ్డీ ఇస్తున్నామని తెలిపారు. లాకర్ సౌకర్యం, బంగారు ఆభరణాలపై రుణాలు, హౌస్ లోన్స్, మార్ట్ గేజ్ లోన్స్ విరివిరిగా ఇస్తున్నామన్నారు. సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ నవంబర్లో ముగుస్తుందని అరుదైన అవకాశం వినియోగించుకోని డిపాజిట్లు చేసుకోగలరని ఖాతాదారు లను కోరారు. ముఖ్యంగా రిటైర్మెంట్ ఉద్యోగులకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. సంగారెడ్డి బ్యాంక్ సిబ్బందిని అభినందించారు. చిన్న వ్యాపారులకు ఎస్టిఎంఎల్ లోన్స్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం వి.వి. గోపాల్, బ్యాంక్ మేనేజర్ మొగులయ్య, అసిస్టెంట్ మేనేజర్ మహేందర్ క్యాషియర్ రమ్య ఖాతాదారులు పాల్గొన్నారు.

గీతారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

మాజీ భారీ పరిశ్రమల శాఖ మంత్రి జె.గీతారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ సాకి ఆనంద్, బుచ్చి రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, మార్క సతీష్, తండ నవీన్‌లు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ గీతారెడ్డిని మర్యాద పూర్వక భేటీ కావడం జరిగిందని, ఈ భేటీ లో సిద్దిపేట మున్సిపల్ కౌన్సిల్ సమస్యలపైన చర్చించడం జరిగిందని తెలిపారు. కౌన్సిల్ సమస్యల పరిష్కార దిశగా తనవంతు సహకారం అందిస్తానని, తన మద్దతు ఎప్పుడు ఉంటుందని గీతా రెడ్డి తెలిపారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచనలిస్తూ, సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ



నవతెలంగాణ-దుబ్బాక

సామాజిక విప్లవకారుడు,తొలి ఆత్మగౌరవ ప్రతీక భాగ్యరెడ్డి వర్మ అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్ అన్నారు.భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి సందర్భంగా బుధవారందుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి పూలమాలలు వేశారు.వారు మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ ఆది హిందూ మహాసభను స్థాపించి 26 పాఠశాలలను స్త్రీల విద్య కోసం ఏర్పాటు చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్,కౌన్సిలర్లు ఆస యాదగిరి,బంగారయ్య,బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్,ఆస రవి,దశరథం,శంకర్,శ్రీను,నాని,అనిల్,పలువురు పాల్గొన్నారు.

వరదరాజస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామంలోని రెండవ కంచిక విరాజిల్లుతున్న వరదరాజస్వామి జాతరకు ఈ నెల 25న రావలసిందిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని గజ్వేల్‌లోని తన నివాసంలో కలిసి బుధవారం వరదరాజపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డీలర్ కిష్టయ్య, రథోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ ఆలయ మాజీ చైర్మన్ బత్తుల మల్లేశ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యువజన అధ్యక్షులు అంతని ప్రభాకర్, సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి, బాబి, తదితరులున్నారు.

కొమ్మూరిని కలిసిన మారెళ్ళ



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డిని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ భాస్కర్ రెడ్డి, బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట నాయకులు వేచరేణి కనకయ్య, చిగుళ్ల రాములు, మారెళ్ళ బాలరాజ్ రెడ్డి, తదితరులు ఉన్నారు

కుక్కల దాడిలో బర్రె మృతి



నవతెలంగాణ-సిద్దిపేట

కుక్కల దాడిలో తన బర్రె మృతి చెందిందని పట్టణంలోని 1 వ వార్డు లింగారెడ్డిపల్లికి చెందిన పిన్నింటి తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బర్రెను తన పొలం దగ్గర కట్టేసి ఉండగా, కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ 50వేల నష్టం జరిగిందని, ప్రభుత్వం తనను ఆదుకొని, ఆర్థిక సహాయం చేయాలని వేడుకున్నారు.

విద్యుత్ అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మల తొలగింపు



నవతెలంగాణ-గజ్వేల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ అంతరాయం కలుగుతూ వస్తుంది. గజ్వేల్ పట్టణంతోపాటు ప్రజ్ఞాపూర్‌లో సైతం ఈదురు గాలులు భారీ వర్షాలు ఇటీవల కురిశాయి. దీంతో గంటల తరబడి విద్యుత్ అంతరాయం ఏర్పడడాన్ని దృష్టిలో పెట్టుకొని బుధవారం ప్రజ్ఞాపూర్ గ్రామంలో విద్యుత్ అధికారులు విద్యుత్ అంతరాయం కలిగిస్తున్న చెట్ల కొమ్మలను తొలగించారు. ప్రజ్ఞాపూర్ చౌరస్తా నుంచి గజ్వేల్ పట్టణ సమీపం వరకు విద్యుత్ వైర్లకు ఆనుకొని ఉన్న చెట్లను వాటి కొమ్మలను జెసిబి ద్వారా తొలగించారు. వర్షాలు ఏ స్థాయిలో పడ్డా చెట్ల కొమ్మలు గాలులకు విరిగి విద్యుత్ వైర్లపై పడడంతో కరెంటు పోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. విద్యుత్ వైర్లను సరిగా చేయాలంటే కొమ్మలు తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఈదురుగాలు వీచిన, వర్షాలు కురిసిన సమయాలలో విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉంటున్నారు. అయినప్పటికీ విద్యుత్ అంతరాయానికి ఏర్పడుతున్న సమస్యను గుర్తించాలంటే కొన్నిచోట్ల చెట్ల కొమ్మలు అడ్డొస్తున్నాయని విద్యుత్ అధికారులు, సిబ్బంది పేర్కొంటున్నారు. అందుకే తొలగింపు చర్యలు చేపట్టారు.

స్త్రీ విద్యకు పునాది వేసిన భాగ్యరెడ్డివర్మ

- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవతెలంగాణ-గజ్వేల్



స్త్రీ విద్యకు పునాది వేసిన తొలి సామాజిక విప్లవ కారుడు భాగ్యరెడ్డి వర్మ అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి సందర్భంగా బుధవారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో, అంబేద్కర్ భవన్‌లో భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాలల వేసి జయంతోత్సవాలను జరిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఆది హిందు మహాసభ పేరుతో దక్షణ భారత దేశ ప్రజలను అసమాతలకు వ్యతిరేకంగా చైతన్య పర్చరన్నారు. చదువు నిరాకరించిన స్త్రీలకు 26 పాఠశాలలను ఏర్పాటు చేసి స్త్రీల విద్యను అందించిన సామాజిక విప్లవకారుడు భాగ్యరెడ్డి వర్మ అని కొనియాడారు. డాక్టర్ అంబేద్కర్‌తో కలిసి పని చేసి దళిత దేశ నేత అంబేద్కర్‌ను ప్రకటించాడని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో దళిత ఉద్యోగుల ఐక్య వేదిక నాయకులు పి.ఎల్లయ్య, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, గౌసొద్దిన్, చంద్రం, కనకస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి వాసవి క్లబ్ ఆర్థిక సహకారం

- వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్

నవతెలంగాణ-సిద్దిపేట



నిరుపేద కుటుంబానికి చెందిన వడ్ల ఫణీంద్ర ఉన్నత చదువు కోసం వాసవి క్లబ్, యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తెలిసి వాసవి క్లబ్ నాయకుల ఆర్థిక సహకారంతో తండ్రి వడ్ల బిక్షపతికి రూ. 25వేలు అందించినట్లు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా పేద విద్యార్థులకు సరస్వతి పథకం కింద స్కాలర్షిప్పులు, నోట్ బుక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటకు చెందిన వాసవి క్లబ్బుల ద్వారా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పేదవారికి అన్నపూర్ణ పథకం కింద ప్రతి నెల బియ్యము, పెన్షన్లు, పేద వధువులకు పుస్తె మట్టెలు, వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోడానికి ఆర్థిక సహకారం అందించడం చాలా గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు ఐత రత్నాకర్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గంప కృష్ణమూర్తి, జోన్ చైర్మన్ చింత రాజేంద్రప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, యూత్ క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి హరి కిరణ్, క్లబ్ మాజీ అధ్యక్షులు కొండ అంజన్న, కార్యదర్శులు తోట విశ్వం, బుక్క శివ, పి ఆర్వో సోమ దుర్గయ్య, కాసనగట్టు శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పెద్దబోయిన పెంటవ్వ (70) ఇటీవల మృతి చెందింది. బుధవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, కరుణాకర్, దుర్గాప్రసాద్, రాములు, లక్ష్మణ్, తదితరులున్నారు.

269 కుట్టు కేంద్రాల ద్వారా యూనిఫాంల తయారీ

- 82,117 విద్యార్థులకు జూన్ 11 నాటికి
- యూనిఫామ్ అందించడానికి ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ పాఠశాలలో చదివే బడుగు, బలహీన వర్గాల, నిరుపేద కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ప్రభుత్వం ఏకరూప దుస్తులను అందిస్తున్నది. పాఠశాలల్లో చదివే పిల్లలందరూ సమానం అనే భావన పిల్లల్లో కల్పించడం కోసం ఒకే విధమైన యూనిఫామ్‌ను విద్యాశాఖ విద్యార్థులకు అందిస్తున్నది. ఈ సంవత్సరం జూన్ 12 నుంచి తరగతులు ప్రారంభం కానున్నందున జూన్ 11 నాటికే పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా యూనిఫారాలు పాఠశాలలకు పంపిణీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 941 ప్రభుత్వ పాఠశాలల్లో 82,117 విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలు తెరిచిన తర్వాత వారి సంఖ్య కూడా మారే అవకాశాలు ఉన్నాయి.

82,117 మంది విద్యార్థులకు యూనిఫామ్‌లు

జిల్లాలో 941 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 902 ప్రభుత్వ, లోకల్ బాడీస్ పాఠశాలలు ఉండగా, 22 కేజీబీవీలు, 14 టి ఎస్ఎంఎస్ పాఠశాలలు, ఒకటి సిద్దిపేటలో యుఆర్ఎస్ పాఠశాల, గజ్వేల్‌లో 1 ఎయిడెడ్ పాఠశాల, సిద్దిపేట శివారులోని ఏన్సన్ పల్లెలోనీ ఒక పాఠశాలలో ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు 82,117 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. వీరందరికీ జూన్ 11 నాటికి ఒక్క యూనిఫాం అందించడానికి విద్యాశాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. మరొక యూనిఫామ్‌ను పాఠశాలలు ప్రారంభించిన తర్వాత అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

269 కుట్టు కేంద్రాల ద్వారా యూనిఫాంల తయారీ.

జిల్లావ్యాప్తంగా ఉన్న విద్యార్థుల కోసం ప్రస్తుతం 1.80 లక్షల మీటర్ల వస్త్రం వచ్చి ఉన్నది. దీనిని డిఆర్‌డిఏ, మెప్మా ద్వారా 269 కుట్టు కేంద్రాలలోనీ కుట్టే వారి కోసం యూనిఫామ్స్ తయారీ కోసం వస్త్రంను పంపించారు. ఆ కేంద్రాలలో కుట్టేవారికి జతకు రూ. 50 ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. జూన్ 11 నాటికి యూనిఫామ్స్ తయారుచేసి



విద్యార్థులకు అందించనున్నారు.

వస్త్రంను మండలాలకు పంపించాం
శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి

మన జిల్లాకు కేటాయించబడిన ఏకరూప దుస్తుల కోసం వచ్చిన వస్త్రాన్ని వివిధ మండలాలకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పంపిణీ చేశాం. ఆ మండలాలలో మహిళా సంఘాలు, ఇతరుల ఆధ్వర్యంలో యూనిఫాంలు కుట్టబడతాయి. పాఠశాలలు ప్రారంభించిన తొలి రోజులలోనే విద్యార్థులకు అందించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నాం.

రైతులకు హమాలీ బకాయిలు చెల్లించేది ఎప్పుడో..

- చేతి నుంచి చెల్లించిన డబ్బుల కోసం ఎదురు చూస్తున్న రైతులు

నవతెలంగాణ-గజ్వేల్

ఆరుగాలం కష్టపడి ధాన్యం పండిస్తున్న రైతులు పంటను విక్రయించే సమయంలో ఆకాల వర్షాలు విరుచుక పడుతున్నాయి. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారు విక్రయించే ధాన్యం నగదు రైతుల ఖాతాలో జమ చేస్తున్న సర్కార్ హమాలి చెల్లింపులు మాత్రం బకాయిలు పెడుతుంది. కొన్నాళ్లుగా చెల్లింపులు చేయడం లేదు. సిద్దిపేట జిల్లాలో రైతులకు ప్రభుత్వం సుమారు రూ 15.41 కోట్ల హమాలి చెల్లింపులు చేయాల్సి ఉంది. 2018 నుంచి చెల్లింపులు చేయడం లేదని ఎప్పుడు చెల్లిస్తారనేది స్పష్టత లేదు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో గోన సంచులు ప్రభుత్వం సమకూర్చుతుండగా కుట్టేందుకు సుత్తిలను రైతులే ఇంటి నుంచి తీసుకొచ్చుకుంటున్నారు. తూకం వేసిన బస్తాలలో నింపి లారీలో ఎక్కించే హమాలీల ఖర్చు ముందుగానే రైతులు చెల్లిస్తూ వస్తున్నారు. ఇదిలా ఉండగా హమాలీ ఖర్చుల కింద క్వింటాల్‌కు రూ 5.20లు తిరిగి చెల్లిస్తుంది. కొనుగోళ్ల సీజన్ ముగిసిన తర్వాత నెల రోజులకు కేంద్రాలు నిర్వహించి ఏజెన్సీలు హమాలి సొమ్ము చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. హమాలీ కూలీలకు ప్రాంతాన్ని బట్టి క్వింటల్‌కు రూ 55ల నుంచి రూ 88 వరకు చెల్లిస్తూ రైతులు భరిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం నామమాత్రంగా క్వింటాల్‌కు రూ 5.20లు మాత్రమే ఇస్తుంది. కొద్దిపాటి డబ్బులైన సంవత్సరాలు పాటు చెల్లించకపోవడం విచారకరమన్నారు. ఖర్చులను ప్రభుత్వం నేరుగా రైతులకు కాకుండా ఏజెన్సీలకు చెల్లించాలని నిబంధనలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ధాన్యం అమ్మిన నగదు వచ్చిన తర్వాత నెల నెల తర్వాత తీర్చే హమాలి ఖర్చులు తీసుకోవాలని విషయం చాలామందికి అవగాహన లేదు. ఏజెన్సీ నిర్వహించే ఖాతాల తర్వాత కొనసాగుతాయని వాటిలో గ్రూప్ లీడర్లు దిగిపోవడం కొత్త వారు రావడం జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే హమాలి ఖర్చులను ఏజెన్సీలు రైతులకు ఎలా చెల్లిస్తాయని ప్రశ్నార్థంగా మారింది. గతంలో కొందరు చేతివాటం ప్రదర్శించి ఎగ్గొట్టినట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరగా హమాలి ఖర్చులను రైతులకు అందజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 2018 నుంచి రైతులకు బకాయి ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

వర్షాకాలం, రబీ సీజన్ మొత్తం ధాన్యం కొనుగోలు.



2017-18.లో 282 కొనుగోలు కేంద్రాల్లో.2.04,712 కొనుగోలు క్వింటాళ్లు కొనుగోలు చేశారు. 2018-19గాను 283 కొనుగోలు కేంద్రాల్లో 2,03,215 క్వింటాల్లు, 2019-20లో 515 కొనుగోలు కేంద్రాలు 4,57,099 క్వింటల్లో కొనుగోలు 2020-21లో.801 కొనుగోలు కేంద్రాల్లో 7,65,323 క్వింటాల్లో ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 2021-22,823 కొనుగోలు కేంద్రాల్లో 11,15,179 క్వింటాళ్ల ధాన్యమును కొనుగోలు చేశారు. 2022-23లో.826 కొనుగోలు కేంద్రాల్లో 7,31,555 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 2023-24.లో.407 కొనుగోలు కేంద్రాల్లో 3,09,026 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ ప్రకారం రైతుకు హమాలీ ఖర్చులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం ఉంది.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సర్వేపై సర్వత్ర చర్చ

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సర్వేపై సర్వత్ర చర్చ
- గత అధికార పార్టీ 400 ఇండ్లు తమకు అనుకున్న వారికి టోకెన్లు ఇచ్చినట్లు గుర్తించింది

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మున్సిపల్ పరిధిలో సంగాపూర్ సమీపంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించే దశలో మళ్లీ సర్వే చేసే అవకాశం కనిపిస్తుంది. ఇటీవల 'నవ తెలంగాణ' దినపత్రికలో ప్రధాన సంచికలో ప్రచురించిన గజ్వేల్‌లో డబుల్ బెడ్ రూమ్ ఖాళీ చేయాలి అనే శీర్షికతో ప్రచురితమైన కథనం జిల్లా ఉన్నతాధికారులు, డివిజన్ రెవెన్యూ అధికారులను కదిలించింది. డబుల్ బెడ్ రూమ్‌లను సర్వే చేసేందుకు ఇటీవల రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లగా నిర్వాసితులు సర్వేను అడ్డుకున్న విషయం తెలిసిందే. తమకు రావలసిన బెనిఫిట్స్ పూర్తి దశలో ఇచ్చిన తర్వాతనే ఖాళీ చేస్తామని కరాకండిగా చెప్పి సర్వే అధికారులను వెనుకకు పంపించారు. మరో పక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు డ్రా పద్ధతిలో టోకెన్ పొందినవారు అక్కడికి వెళ్లి నిర్వాసితులతో నిత్యం గొడవలకు దిగుతున్నారని రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. ఇదే దశలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే వద్దకు, చివరకు పోలీస్ స్టేషన్ కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంచాయతీ చేరినట్లు సమాచారం. ఇందులో భాగంగానే మంగళవారం సాయంత్రం గజ్వేల్ తహశీల్దార్ శ్రావణ్ కుమార్‌తో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంద బోయిన ఎల్లయ్యలు చర్చించారు. 1150 ఇండ్లను డ్రా పద్ధతిలో పేదలకు కేటాయించినప్పటికీ అందులో తప్పుల తడకలు ఉన్నాయని తిరిగి సర్వే చేయాలని అధికారులు సైతం భావిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఉన్నంత అధికార దృష్టికి ఇప్పటికే తీసుకుపోయినప్పటికీ పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉండడం వల్ల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగిగానే రీసర్వే చేసే అవకాశం మెండుగా కనిపిస్తుంది. డ్రా తీసిన 1150లో అర్హులైన లబ్ధిదారులు 800



వరకు ఉండవచ్చని మిగతా వారికి బంగ్లాలు భవనాలు ఉన్నట్లు అధికారుల దృష్టికి సైతం వచ్చినట్లు తెలుస్తుంది. ఈ విషయంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, సీ పీఐ(ఎం) నాయకులు ఎల్లయ్య విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. సమాచారాన్ని సేకరించే దశలో అధికార పార్టీ నాయకులు ఉన్నట్లు సమాచారం. గత ప్రభుత్వంలో కొందరు నాయకులు ఉన్నవారికి డ్రా పద్ధతిలో ఇల్లు కేటాయించినట్లు అధికార పార్టీ నాయకుల దృష్టికి వచ్చినట్లు తెలుస్తుంది. వారిని గుర్తించేందుకు అధికార పార్టీ నాయకులు రంగంలో కి దిగినట్లు తెలిసింది. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి సైతం తీసుకపోయినట్లు సమాచారం. పార్లమెంటు ఎన్నికల కోడ్ పూర్తి కాగానే విచారణ ప్రారంభించే అవకాశం ఉందని తెలుస్తుంది.

పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రం ద్వారా రైతులకు పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలైనా జనుము , జీలుగ విత్తనాలను మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించాలన్న ఆత్రుతతో రైతులు రసాయనిక ఎరువులను విపరీతంగా వినియోగించడం వలన భూసారం దెబ్బతిని, పంటలకు సూక్ష్మ స్థూల పోషకాలు లోపాలకు, చీడపీడల ఉధృతికి లోనవుచున్నాయని కావున భూసారం పెంపొందించుకోవడానికి రైతులు రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి పచ్చి రొట్టె ఎరువులు ఉపయోగించాలన్నారు. ప్రభుత్వం 60 శాతం సబ్సిడీ మీద జనుము, జీలుగ విత్తనాలను మండల కేంద్రంలో పంపిణీ చేస్తుందని తెలిపారు. జనుము 40 కిలోల బస్తాకు రైతు రూ. 1448, జీలుగ 30 కిలోలు బస్తాకు రూ.1116 చెల్లించాలన్నారు. రైతులు ముందుగా సంబంధిత రైతు వేదికలలో పట్టాదారు పాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్‌తో వ్యవసాయ విస్తీర్ణ అధికారులను సంప్రదించి తమకు కావలసిన విత్తనాల కూపన్ పొంది తరువాత జగదేవపూర్‌లోని డీసీఎంఎస్ రైతు సేవా కేంద్రంలో డబ్బులు చెల్లించి విత్తనాలను పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్, డీసీఎంఎస్ రైతు సేవ కేంద్రం నిర్వాహకులు జిల్లా కిరణ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

- ఎన్నికల కరపత్రాలను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చేర్యాల



వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలను బుధవారం చేర్యాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజాసమస్యలపై గళమెత్తే తీన్మార్ మల్లన్నను గెలిపించాలని, గతంలో అనేక సార్లు చేర్యాల ప్రాంత సమస్యలపై, తపాస్పల్లి నీళ్ళ తరలింపు విషయంపై, రెవెన్యూ డివిజన్‌పై స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సీనియర్ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ముస్త్యాల కిష్టయ్య, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, భూమిగారి మహేందర్, దాసరి శ్రీకాంత్, నీలం సన్నీ, మామిడాల నాగరాజు, పాల లక్ష్మీనారాయణ, పోతుగంటి ప్రసాద్,అంబాల రాము గౌడ్ పాల్గొన్నారు.

ప్రతి విద్యా సంవత్సరం మెరుగైన ఫలితాలు

- గజ్వేల్ మండల విద్యాధికారి సునీత
- అమ్మ ఆదర్శ పథకం అమలు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన ఫలితాలు సాధిస్తూ ముందుకు వస్తున్నామని గజ్వేల్ మండల విద్యాధికారి సునీత తెలిపారు. బుధవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ప్రస్తుతం విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో 96% ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. మొత్తం విద్యార్థులు 1007 మంది విద్యార్థులకు 962 మంది విద్యార్థులు 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె చెప్పారు. మండలంలో మొత్తం 58 పాఠశాలలు ఉన్నాయని ఇందులో 14 హైస్కూల్, 8 ప్రాథమిక ఉన్నత పాఠశాలు, 37 ప్రాథమిక పాఠశాలలు ఉన్నట్లు ఆమె చెప్పారు. మండలంలో 316 మంది ఉపాధ్యాయులు ఉన్నారని ఆమె పేర్కొన్నారు. ఇదిలాఉండగా మల్లన్న సాగర్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే కొంత ఉపాధ్యాయుల కొరత ఉందని, ఆ విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోతున్నట్లు ఆమె చెప్పారు. మల్లన్న సాగర్‌లో హైస్కూల్లో కొంతవరకు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ మిగతా రెండు చోట్ల ఉపాధ్యాయులు అవసరం ఉన్న వరకు లేరని ఆమె అన్నారు. ఉపాధ్యాయులను సమకూర్చి విద్యా బోధన గత సంవత్సరం కొనసాగించామని ఆమె గుర్తు చేశారు. అమ్మ ఆదర్శ పథకం కింద గుర్తించిన పనులను చేపడుతున్నామని జూన్‌లో పాఠశాల ప్రారంభం అయ్యే లోపు పూర్తి చేస్తామని ఆమె అన్నారు. పనులకు 25% నిధులు కూడా మంజూరైనట్లు ఆమె చెప్పారు. పాఠశాలలకు నిధులను ప్రభుత్వం కేటాయించిందని ఆమె అన్నారు. పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆమె అన్నారు. అమ్మ ఆదర్శ కమిటీలు ఇతర పనులను ప్రభుత్వం సూచించే విధంగా ముందుకు వెళ్తామన్నారు.

వర్షాకాల పంటల ప్రణాళిక సిద్ధం

- రైతులకు అందుబాటులోఎరువులు, ఫర్టిలైజర్
- రైతు డీలర్ నుంచి రసీదు పొందాలి

గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ వ్యవసాయ ఏడిఏ పరిధిలో వర్షాకాలం పంటల సాగు కోసం ప్రణాళిక సిద్ధం చేసినట్లు గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్ తెలిపారు. బుధవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ గజ్వేల్ పరిధిలోని గజ్వేల్, కొండపాక, రాయపోల్ మండలాల్లో పంటలు సాగు చేసే రైతులకు అన్ని అందుబాటులో ఉంచామని ఆయన చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ దశలోనే రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నామని ఆయన అన్నారు. గజ్వేల్ డివిజన్లో రైతులు సాగు చేసే పంటలకు కావలసిన ఎరువులు, ఫర్టిలైజర్స్, విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. గజ్వేల్ డివిజన్లో పత్తి సాగు 26,476 ఎకరాలలో సాగు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. వరి 51,488 ఎకరాలు, మొక్కజొన్న 33,17 ఎకరాల్లో సాగు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న విత్తనాలు పత్తి ప్యాకెట్లు 15000, వరి 13200, మొక్కజొన్న 250 క్వింటాళ్లు అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం తక్షణమే రైతుకు కావలసిన 52,952 పత్తి ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు. వరి సీడ్స్ 1255 క్వింటాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. మొక్కజొన్న 232 క్వింటాల్లు ఉన్నాయన్నారు. గజ్వేల్ డివిజన్లో ఎరువులు యూరియా అవసరం 9250 టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం ఈ నెలలో అవసరం ఉన్న 350 టన్నులు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. కాంప్లెక్స్ 7500 టన్నుల అవసరముండగా ప్రస్తుతం నిల్వకు 550 టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. డిఏపి 6200 టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం 299 టన్నులు నిల్వ ఉన్నాయన్నారు. పొటాష్ 4200 టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం నిల్వకు 125 టన్నుల పొటాష్ అందుబాటులో ఉందని ఆయన చెప్పారు. ప్రతి నెలకు అవసరం బట్టి ఎరువులు ఫర్టిలైజర్ అందజేస్తామని ఆయన చెప్పారు. అదేవిధంగా డీలర్ల వద్ద రైతు తీసుకుంటున్న ఫర్టిలైజర్, విత్తనాలకు రసీదు పొందాలని అధిక రేట్లకు ఇచ్చినట్లయితే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. రైతులకు సూచనలు సలహాలు అందిస్తున్నామని ఆయన చెప్పారు. గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్లోని కొండపాక, గజ్వేల్, రాయపోల్ మండలాల్లో రైతులకు కావలసిన సమాచారాన్ని అందిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి విషయాన్ని ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకుపోయి క్రింది స్థాయిలో వారు సూచనలు సలహాలు అమలు చేస్తున్నామన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి



నవతెలంగాణ-చేర్యాల

రైతులు ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు చేయించుకొని భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మన గ్రోమోర్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో బుధవారం మన గ్రోమోర్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు చేయించినట్లయితే ఆ భూమిలో ఉన్న లోపం తెలుసుకొని సేంద్రియ, రసాయన ఎరువులు తగిన పాళ్లలో వాడడం ద్వారా అధిక పంట దిగుబడి సాధించవచ్చని, తెగుళు, ఇతర వ్యాధుల నుంచి పంటలను రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో మన గ్రోమోర్ ప్రతినిధులు సురేష్, జానకయ్య, మధుసూదన్, మురళి, నాగరాజు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు సస్పెండ్

నవతెలంగాణ - కొమురవెల్లి : పరాయి స్త్రీతో సహజీవనం వ్యవహారంలో సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో కొమురవెల్లి ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న యం. నాగరాజును సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ ఎ. వి. రంగనాథ్ బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు భార్య మానసకు తెలవకుండా మరో మహిళలతో కొమురవెల్లిలోనే సహజీవనం చేస్తున్నాడని ఎస్ఐ నాగరాజు భార్యతో పాటు తల్లి, బంధువులు కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం ధర్నా చేసిన విషయం పలు పత్రికల్లో, ప్రచార మధ్యమాల్లో రావడంతో ఈ సంఘటనపై సిద్దిపేట పోలీస్ కమిషనర్ విచారణ జరిపి ఇచ్చిన నివేదికలో ఆరోపణలు నిర్ధారణ కావడంతో పోలీస్‌ల కీర్తి ప్రతిష్టలకు భంగం కలిగించే విధంగా ఎస్ఐ ప్రవర్తన ఉండడంతో పరాయి స్త్రీ తో సహజీవనం చేస్తున్నందుకు ఎస్.ఐ నాగరాజును సస్పెండ్ చేస్తున్నట్లుగా మల్టీ జోన్ 1 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు.

రేణుక ఎల్లమ్మ దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

రేణుక ఎల్లమ్మ దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట మాజీ సుడా చెర్మెన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యాల దేవేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజ్ గోపాల్ పేట గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇసుక వేలం

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఈ నెల 21న టాస్ స్పోర్ట్స్ పోలీసులు సీజ్ చేసిన 25 ట్రిప్పుల ఇసుకను ఈనెల 23న వేలంపాట వేయనున్నట్లు తహసిల్దార్ వైశ్యాం తెలిపారు.వేలం పాటలో పాల్గొనేవారు రూ.5000 డిపాజిట్ చెల్లించాలని ఆయన తెలిపారు వేలంపాటలో అత్యధికంగా వేలం పాట పాడిన వారికి ఇసుక దక్కుతుందని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి, బెక్కల్, దూల్మిట్ట, గ్రామాల్లోని సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉన్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు. మండలంలో విద్యుత్ అంతరాయం విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్లను తొలగించేందుకు విద్యుత్ అంతరాయం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి ప్రజలు రైతులు సహకరించాలని ఆయన కోరారు.

ఎల్లమ్మ దేవాలయానికి జెడ్పిటిసి విరాళం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేసిన ఎల్లమ్మ తల్లి దేవాలయానికి. మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి లక్ష రూపాయలు, యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్యారి కమలాకర్ యాదవ్ రూ.10 వేల విరాళం అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు అనిల్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

కొనసాగుతున్న వరదరాజులస్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వరదరాజ్‌పూర్ గ్రామంలో గల వరదరాజులస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం చతుర్దశి ఉదయం హవనము, సుదర్శన నారసింహ ఇష్టి, బలిహరణ, శేషవాహనము (సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం), హనుమంత సేవ శ్రీవీరహనుమాన్ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం, నృసింహ జయంతి, తీర్థప్రసాదము. కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, మండల కో-ఆప్షన్ లక్కాకులసాహెరా నరేష్, తాజా మాజీ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, ఆలయ పూజరులు, వరదాచార్యులు, వేణుగోపాల చార్యులు, నాయకులు హన్మంతరెడ్డి, వెంకటేష్ గౌడ్, రాంరెడ్డి, సంతోష్ రెడ్డి, మత్రం నర్సింలు, డీలర్ కిష్టయ్య, అంతని ప్రభాకర్, బాబి పాల్గొన్నారు

ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని గెలిపించాలి




బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు

నవతెలంగాణ-చేర్యాల

ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జింకల పర్వతాలు పట్టభద్రులను కోరారు. చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ చదువుకొని విజ్ఞానంతో ఉన్నామని, ఆలోచించి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికి వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఓటు అడిగే హక్కు తీన్మార్ మల్లన్నకు లేదని, మీడియా పేరు చెప్పుకొని అక్రమంగా కోట్లు సంపాదించాడని ఆరోపించారు. రాకేష్ రెడ్డిని గెలిపించుకుంటే శాసన మండలిలో సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతారన్నారు. ఈ ప్రచారంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గూడూరు బాలరాజు, వికలాంగుల గ్రామ శాఖ అధ్యక్షులు బట్టు మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్నపల్లి చంద్రం పాల్గొన్నారు.

వరి ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లించాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రైతులు పండించిన వరి ధాన్యానికి వెంటనే రూ.500 బోనస్ చెల్లించాలని మండల బీజేపీ అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. బుధవారం పేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు పండించిన వరి ధాన్యానికి రూ.500లు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చారని. ప్రస్తుతం హామీని విస్మరించి రైతులను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు మాత్రమే రూ.500లు ఇస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా రైతులు 90% దొడ్డు బియ్యం ధాన్యాన్ని పండిస్తారని రైతులు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం వెంటనే రూ.500లు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్‌లు అశోక్, సుధాకర్, నాయకులు శ్రీశైలం, వెంకటయ్య , కురుమ దేవయ్య, మంగలి కృష్ణ, గుగుడాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మట్టి మాఫియా ఆగడాలు

- చెరువు సంపదను దోసుకెళుతున్న
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలో మట్టి మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ముందుకు రాకపోవడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు. అనుమతులు లేకుండా మట్టిని తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. రైతుల అవసరాల సాకుతో ప్రభుత్వ భూములను కొల్లగొట్టి తరలించుకుపోతున్నారు. కొంత మంది మట్టి మాఫియా అవతారం ఎత్తి వ్యాపారం చేస్తూ రూ. లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. ఈ తవ్వకాల తంతు వెనుక ఓ పార్టీ నాయకుల ఆశీస్సులు ఉండటంతో మట్టి దందా జోరుగా సాగుతోందనే ఆరోపణలున్నాయి. నంగునూరు మండల పరిధిలోని మగ్దుంపూర్‌లోని ఊర చెరువు, అంక్షాపూర్ గ్రామంలోని నభి చెరువులో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వేస్తున్నారు. మట్టిని ట్రాక్టర్లల్లో ఖాళీ స్థలాలు, లేఅవుట్లుకు తరలిస్తూ ఒక్కొక్క ట్రాక్టర్‌కు వెయ్యి నుంచి రెండు వేల వరకు వసూలు చేస్తున్నారు. భారీగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనుమతి లేకుండా చెరువులో నుంచి మట్టిని తరలించవద్దని, ఒక వేళ తరలిస్తే వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిసినప్పటికీ వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. గత ప్రభుత్వాయహంలో చెరువుల ఆధునీకరణకు లక్షలాది రూపాయలు చెల్లించి మిషన్ కాకతీయ పేరుతో మరమ్మత్తులు చేపట్టారు. విచ్చలవిడిగా జేసీబీల సాయంతో పెద్ద పెద్ద గోతులు తీస్తూ చెరువు అందాలనే కనుమరుగయ్యేలా చేస్తున్న సంబంధిత చెరువులను కాపాడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. వాన నీరు నిల్వ కోసం రైతులకు ఉపయోగపడే చెరువు నుంచి మట్టి తరలించవద్దని గ్రామస్తులు అడ్డు చెప్పినా వారిని సైతం లెక్కచేయకుండా చెరువును తోడి ట్రాక్టర్లల్లో మట్టిని తరలించుకుపోతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే నంగునూరు మండల కేంద్రంలో చౌడు చెరువును ఇండ్ల నిర్మాణం కోసం పూడ్చి వేస్తున్నారని సంబంధిత అధికారులకు ముదిరాజ్ కులస్తులు పిర్యాదు చేసినట్లు తెలిసింది. గతంలోనే మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు సైతం కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీచేశారు. కొన్ని రోజులు ఆగి పోయింది. మరల విచ్చలవిడిగా చెరువును పూడ్చి వేస్తున్నారని





ముదిరాజు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్



నవతెలంగాణ-గజ్వేల్ : అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని, కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాన్ని పున: సమీక్షించుకోవాలని అన్ని రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతు పండించిన వరి పంటకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇస్తే రైతులు ఆనందం వ్యక్తపరిచారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వరి ధాన్యానికి బోనస్ చెల్లింపు అంశంపై ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న సన్నవడ్లకే బోనస్ చెల్లింపు నిర్ణయంపై రైతులు ఆశ్చర్యం, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. దొడ్డు రకం వడ్ల కూడా బోనస్ ఇవ్వాలని దొడ్డు రకం కూడా రైతులే పండిస్తున్నారని ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. దొడ్డు రగం పండించే రైతులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా మంత్రివర్గం తీసుకున్న సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ నిర్ణయాన్ని పున: సమీక్షించుకొని అన్ని రకాల వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వాలని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునర్ సమర్పించుకోవాలని ఆయన కోరారు.

యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలంలోని పెద్దరాజపేట గ్రామ శివారులో వ్యవసాయ భూముల నుంచి యదేచ్ఛగా మట్టిని అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని అమ్ముతున్నారని, మట్టిని రవాణా చేస్తున్న టిప్పర్ల నుండి గ్రామంలో వెలబడుతున్న ధూళితో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నప్పటికీ పట్టించుకోకుండా మట్టిని తరలించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని, ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపుదారులపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ తొలి దళిత కిరణం భాగ్యరెడ్డి వర్మ









నవతెలంగాణ-రాయపోల్

భారతదేశ చరిత్రలో అణగారిన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన తెలంగాణ తొలి దళిత కిరణం భాగ్యరెడ్డి వర్మ అని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. బుధవారం రాయపోల్ మండలం కేంద్రంలో భాగ్యరెడ్డివర్మ 136 వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తూ తోటి సమాజంతో ఆత్మగౌరవంగా జీవించడానికి నడుం బిగించిన మహనీయులు భాగ్యరెడ్డివర్మ అన్నారు. సామాజిక న్యాయం కోసం తొలి పునాది రాయి వేసి తన ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేసిన మహా నాయకులు, హైదరాబాద్ దక్కన్ పీఠభూమి పుత్రుడు తొలి దళిత కిరణ మాదిరి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. హైదరాబాదులోని ఇసామియ బజార్‌లో మాదరి రంగమాంబ- వెంకయ్యలకు 22 మే 1888 లో భాగ్యరెడ్డి వర్మ జన్మించారు. ఆయన దళిత అణగారిన వర్గాల తొలి సూర్యుడై ఆత్మగౌరవ పోరాటానికి పునాది వేశారు. దేశంలో అణగారిన వర్గాల సమానత్వం కోసం వివిధ ప్రాంతాలలో పోరాటాలు చేస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వంటి మహనీయులతో కలిసి పని చేసిన గొప్ప నాయకుడు భాగ్యరెడ్డి వర్మ అన్నారు. దళితుల కోసం పని చేస్తూనే సమాజంలో దురాచారాలైన మద్యపాన నిషేధం, బాల్య వివాహాల వ్యతిరేక పోరాటం, జోగిని వ్యవస్థ రద్దు చేయాలని, సమాజంలో మూఢనమ్మకాలు తొలగించడానికి ఆయన వంతు కృషి చేశారు. ప్రధానంగా నిజాం ప్రభుత్వ హాయంలో ఉర్దూ మీడియం పాఠశాలలు ఉన్న సమయంలో బాలికల కోసం ప్రత్యేకంగా 1924వ సంవత్సరంలో 26 తెలుగు మీడియం పాఠశాలలో ప్రారంభం చేసిన గొప్ప త్యాగశీలి మాధురి భాగ్యరెడ్డి వర్మ అన్నారు. నేటి దళిత, బహుజనుల అందరూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జర్నలిస్టులు గణేష్, కనక స్వామి, ముంగిస్ పల్లి మాజీ సర్పంచ్ స్వామి, దళిత సంఘాల నాయకులు లక్ష్మణ్, నర్సింలు, కరుణాకర్, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక

సామాజిక విప్లవకారుడు,తొలి ఆత్మగౌరవ ప్రతీక భాగ్యరెడ్డి వర్మ అని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ 136 వ జయంతి సందర్భంగా బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి పూలమాలలు వేశారు.వారు మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ ఆది హిందూ మహాసభను స్థాపించి 26 పాఠశాలలను స్త్రీల విద్య కోసం ఏర్పాటు చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్,కౌన్సిలర్లు ఆస యాదగిరి, బంగారయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్,ఆస రవి,దశరథం,శంకర్,శ్రీను,నాని,అనిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

ఆది హిందూ ఉద్యమ పితామహులు మాదరి భాగ్యరెడ్డి వర్మ అని మాల మహానాడు మండల అధ్యక్షుడు శివలింగం అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను బుధవారం జగదేవపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారతస్థాయిలో ఆది హిందూ ఉద్యమ నిర్మాతగా ప్రఖ్యాతి గాంచిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. హైదరాబాద్ రాష్ట్రంలో మెజారిటీ భాష అయిన తెలుగు మీడియంలో ఇరవై ఆరు విద్యాలయాలను స్థాపించి విద్యాభివృద్ధికి మొదటి విత్తనాలు నాటిన గొప్ప దార్శనికుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు కుమార్, శేఖర్, మహేష్, నవీన్, పరశురామ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ భవనంలో ఆయన చిత్రపటానికి మాల మహానాడు నాయకులు తుమ్మ శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న అస్పృశ్యత, అంటరానితనం, వ్యక్తుల మధ్య ఉన్న అసమానతలను పోగొట్టేందుకు పరితపించారన్నారు. ఈ కార్యక్రమములో దళిత ఉద్యోగుల సంఘము నాయకులు పంబల ఎల్లయ్య, దమ్మని మల్లయ్య, విశ్వజన జలమండలి జాతీయ నాయకులు మాచాపురం బాల్ నర్సయ్య మాల మహానాడు జిల్లా కార్యదర్శి పాములపర్తి స్వామి, కనకయ్య పాల్గొన్నారు.


నీలం మధుదే విజయం ఖాయం



నవతెలంగాణ-కౌడిపల్లి

మెదక్ ఎంపీ ఎన్నికల్లో త్రిముఖ పోటీలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధునే విజయం సాధిస్తారని అని కాంగ్రెస్ గిరిజన యువ నాయకులు దన్‌సింగ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీలు గత పది సంవత్సరాలలో రాష్ట్రానికి ప్రత్యేక నిధులు తేవడంలో విఫలమయ్యారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ ఢిల్లీలో దోస్తులని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజాపాలనలతో దరఖాస్తు స్వీకరించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. బిజెపి దేశంలో అధికారంలో ఉన్న సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన అన్నారు. గతంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చట్టబద్ధతతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని తీసుకొచ్చి నిరుపేదలకు ఉపాధి కల్పించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు రూ.400ల కూలీ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రోస్, ఫర్టిలైజర్ల షాపుల దగ్గర బి ఆర్ఎస్ కార్యకర్తలతో విత్తనాల కొరత ఉన్నట్లు సృష్టించి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చెందారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు 50 వేల మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.


కుకునూరులో క్రికెట్ టోర్నమెంట్



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి కుకునూర్ గ్రామంలో సమ్మర్ క్రికెట్ టోర్న మెంట్ కుకునూరు గ్రామానికి చెందిన యువకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పిసిసి జనరల్ సెక్రెటరీ నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రోత్సాహంతో నిర్వహించడం జరిగిందని మాజీ ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి తలారి మల్లేష్ అన్నారు. 36 క్రికెట్ టీములతో 15 రోజులపాటు హెూరా హెూరిగా జరిగిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం బహుమతులను అందజేశారు. నిర్వహించడానికి పూర్తి సహాయ ఆర్థిక సహకారాలు బుధవారం ప్రథమ ద్వితీయ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆవుల రాజిరెడ్డి హాజరై ప్రథమ ద్వితీయ బహుమతులను జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్‌లతో కలిసి అందజేశారు. ప్రథమ బహుమతి గెలుపొందిన తూప్రాన్ టీముకు రూ.10 వేలు, ద్వితీయ బహుమతి పొందిన శివంపేట మండలం కొట్టాల టీముకు రూ.5 వేల బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా వారి ఉద్దేశించి మాట్లాడారు. మానసి కొల్లాసానికి స్నేహ సంబంధాలు మెరుగుపరచుకోవడానికి శరీర పుష్టికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తలారి అన్వేష్, పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణ గౌడ్, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి, జీతయ్య గారి కృష్ణ, కర్ర మైసయ్యతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

పార్లమెంటు ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఖాళీ



నవతెలంగాణ- గజ్వేల్

పార్లమెంటు ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల వరకు ఉండాలని కార్యకర్తలను నాయకులను మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రాధేయపడడంతో ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పార్టీలో ఉండిపోయారని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని ఆయన చెప్పారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్‌కు పార్టీలోకి వస్తామని ఫోన్లు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పార్టీ సీనియర్లు మాజీ ప్రజాప్రతినిధులు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన చెప్పారు. మరో దఫా పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ఇతర పార్టీల నాయకులను ఆకర్షిస్తున్నాయన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖం వ్యక్తం చేస్తున్నారన్నారు. మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు లక్ష మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-కొమురవెల్లి

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమావేశాన్ని బ్రాహ్మణపల్లి పర్శరాములు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్, రవీందర్‌లు పాల్గొని మాట్లాడారు మండలంలోని రాశీసాగర్, ఐనాపూర్, గౌరయపల్లి, పోసాన్ పల్లి కొమురవెల్లి, తపస్ పల్లి, మర్రి ముచ్చాల, కిష్టంపేట గ్రామాల గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ఐదు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాలు గడవడానికి అప్పులు చేయాల్సి వస్తుందని అప్పులకు వడ్డీ పెరిగి భారంగా మారుతుందన్నారు ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యంతో పాటు మౌలిక సదుపాయాలైన కార్మికుల చేతులకి గ్లౌజులు, నూనె, సబ్బులు, రెండు జతల బట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశానంతరం కార్మిక బృందంతో కలిసి కొమురవెల్లి ఎంపీడీవో కుమారస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాడూరి రాజలింగం ఉపాధ్యక్షులు డి. సాయిలు, జి. మల్లేశం, సభ్యులు పుష్ప, పద్మ, యాదగిరి, కనకరాజు, కనకయ్య, అగ్గి, భాను ,రాజు, కనకయ్య, నీరటి ,లక్ష్మయ్య ఆర్ నర్సింలు, కళ కృష్ణ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



నవతెలంగాణ -నంగునూరు

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగివున్న ప్రతి కార్యకర్తకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించిందని, పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబసభ్యులకు అండగా నిలిచేందుకు ఈ ప్రమాద భీమా సదుపాయం కల్పిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నంగునూరు మండల కేంద్రానికి చెందిన సుంచన కోట యాదగిరి ఇటీవల ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయిన విషయం తెలిసిందే.వారి కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ 2 లక్షలు మంజూరు అయింది. భార్య మాదవి కీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆ చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తున్నామన్నారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 48 మందికి 2 లక్షల చొప్పున 96 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలియజేశారు.పార్టీ అధ్యక్షులు కేసీఆర్ చొరవతో పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండేందుకే ఈ భీమా సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వం పొంది ప్రమాదవశాత్తు చనిపోయిన ప్రతి కుటుంబానికి పార్టీ పక్షాన ఇన్సూరెన్స్ చేసి రూ.2 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి,సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు కోల మహేందర్ గౌడ్,వుల్లి మల్లయ్య ,ఆకుబత్తిన రాము తదితరులు పాల్గొన్నారు.